ఖుర్‌ఆన్. మన ప్రవక. వారి అనుచరులు మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

VOLUME 1 ISSUE 3 MARCH 2013

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ పారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్. ఇదారా అహ్‌యాల్ ఉలూమ్

చందా వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర చందా - రూ 200/-

నేను. ముహమ్మద్ అబ్దుల్ ఖవీ. పింట్ లైన్ పింటర్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అహ్‌యాల్ ఉలూమ్ ట్రస్. హైదరాబాదు తరుపున ప్రచురిస్తున్నాను.

Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131

www.idara.info E-mail: siraatm@yahoo.com

విషయ సూచిక

1.	ముందు మాట	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	3
2.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ షఫీ సాహబ్ రెహ్	4
3.	మన ప్రవక్త సలలాహుఅలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్ర	ముహమ్మద్ అబుల్ ఖవీ	13
4.	గునాహ్ నుండి దూరంగా ఉండండి....		19
5.	ఇస్లాం మరియు మహిళలు	సంపాదకులు	22
6.	హదీసు ఆణిముత్యాలు	ముహమ్మద్ మంజూర్ నోమానీ రెహ్	24
7.	ఆదర్శ ప్రాయమైన మన ప్రవక్త	డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్ హయ్ రెహ్మతుల్లాహి అలైహ్	26
8.	ప్రవక్త సలలాహు అలైహి వసలమ్ మనకందించిన వెద్య జ్ఞానం		2

ప్రవక్త సలలాహు అలైహి వసల్లమ్ గారు మనకందించిన

వైద్య జ్ఞానం

జమ్ జమ్ తో వైద్యం

ఇబ్నె అబ్బాస్ (రజి) గారి ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా నివేదించారు, 'ఈ సమస్త భూమి పై స్వచ్ఛమైన నీరు ఉంటే అది జమ్ జమ్ ఒక్కటే. ఇది తిన్న వారికి ఆహారం అవ్వుతుంది మరియు అనారోగులకు మందు అవ్వుతుంది. (మజ్మఉల్ ఔసతుల్ తిబ్రానీ: 4059)

ఉత్తర ప్రత్యుత్తరాలకొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/2k/11, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు.

హైదరాబాదు - 500059. ఫోను నం. 8523047313

ముందు మాట

హాజత్ నాజిమ్ సాహబ్, రెండో ఆదివారం చేసిన బయాన్‌లో మనకు గుర్తు చేసిన కొని ముఖ్యమైన సందేశాలు పైగామె హిదాయత్ పాఠకుల కోసం.....

1. అల్లాహ్ యొక్క నామాలను ఎల్లవేళలా జపిస్తూ ఉండాలి.

2. ఖుర్‌ఆన్ ను పఠిస్తూ ఉండండి. ఎందుకంటే, ఈ కార్యం వల్ల మనిషి యొక్క విలువ మరియు అతడి హోదా చెప్పలేనంతగా పెరిగి పోతుంది. ఉదాహరణ ఇస్తూ ఇలా వివరించారు. హరిజనులకు చెందిన ఒక యువకుడు ఇస్లాం స్వీకరించాడు మరియు ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేసాడు. అల్లాహ్ యొక్క దయ వల్ల అతడు సౌదీ అరేబియాలో, అరబ్బుల దేశంలో, అరబ్బుల వరుసల ముందు నిలుబడి, ఇమామ్ హోదాతో వారితో నమాజు చేయిస్తుంటాడు. చూడండి, ఖుర్‌ఆన్ వల్లే అతడు ఆ స్థాయికి చేరాడు. ఈ ఉదాహరణ ఈ లోకంలో లభించిన హోదానే. మరి పరలోకంలో అల్లాహ్, తన పుస్తకాన్ని చదివి, దానిలో తెలిపిన విధంగా అమలు చేసినచో, ఏ రీతిలో సత్కరిస్తారో మనము ఆలోచించను కూడా లేము. హాజ్రత్ అబుల్ హసన్ ఆజ్మీ ఇలా చెబుతారు, 'ముస్లిములు, తమ పిల్లలు ఒక్కసారైనా పూర్తిగా చూసి ఖుర్‌ఆన్ చదివేలా చూడాలి. ఎందుకంటే ఖుర్‌ఆన్ యొక్క ప్రతీ ఒక్క అక్షరంలో అల్లాహ్ యొక్క నూర్ దాగి ఉంది. దానిని చదవడం వల్ల వారి గుండెలలో ఆ నూర్ పెన వేసుకుంటుంది. ఈ కారణంగానే మన పెద్దలందరూ, హాఫిజ్ అయినను, ఖుర్‌ఆన్‌ను చూసి పఠిస్తూ ఉంటారు.

3. మగ మరియు ఆడవారి నడుమ ముఖ్యమైన రెండు బంధాలు ఉన్నాయి. ఒకటి హాకిమ్, మెహ్‌కూమ్ (పాలకుడు, లోబడి ఉనవారు). రెండవది ఆషిక్, మాషూక్ (ప్రేమికుడు, ప్రేమించబడు)

మొదటి బంధం, మగవారిది పై చేయిగా అనిపిస్తుంది. అదే రెండవ బంధానికి అణుగుణంగా చూస్తే ఆడవారిది పై చేయిగా అనిపిస్తుంది. అల్లాహ్ ఇద్దరికి వారి వారి మనస్తత్వాలు మరియు శారీరిక నిర్మాణానికి అణుగుణంగా వారికి కొన్ని బాధ్యతలను అప్పగించి ఉన్నారు. అలా కాదని ప్రకృతి విరుద్ధంగా ఆడవారు హాకిమ్ ఆవ్వడానికి గాని మరియు మగవారు మెహ్‌కూమ్ అవ్వడానికి ప్రయత్నిస్తే అలాగే మగవారు మాషూక్ ఆవడానికి మరియు ఆడవారు ఆషిక్ అవడానికి ప్రయతిసే మొదటికే మోసం వసుంది. అలా చేసే ఇల్లు ఇల్లులా కాక, నరక కూపం అవుతుంది.

ముహమ్మద్ అబ్దుల్ ఖనీ

పత్రికా పరవేకులు మరియు వవసాపకులు

గునాహ్‌ల నుండి దూరంగా ఉండండి మరియు అలాహ్ యొక్క ప్రియ దాసులుకండి

మౌలానా ముహమ్మద్ జుబేర్ సాహబ్

ప్రియమైన పాఠకులారా! అల్లాహ్ ఒక్కడే ఈ సమస్త లోకాలను పాలించుచున్నాడు మరియు మానవులైన మనకు సమస్త ప్రాణకోటి యందు ఉన్నతమైన స్థానాన్ని కల్పించి ఉన్నాడు. అంతే కాక మనకు జ్ఞానాన్ని, దానిని అనుసరించి అమలు చేయగలిగే బుద్ధిని, మనసును ప్రసాదించి ఉన్నాడు. మంచి మరియు చెడు మధ్య తేడాను గమనించడానికి మనలో మంచిని మరియు చెడును తెలుసుకోగలిగే లక్షణాన్ని ఇచ్చి ఉన్నాడు. అంతేకాక మానవుడు అనుభవించడానికి ఎన్నో ఎన్నెన్నో సుఖాలను, తినడానికి రుచులను ఇంకా మనము లెక్కపెట్టలేనన్ని కరుణా కటాక్షాలను ఇచ్చి ఉన్నాడు. వీటిని మానవుడు బ్రతికి ఉన్నంతకాలము అనుభవిస్తూ ఉంటాడు.

ఈ సమస్త లోకాలలోని సృష్టి అంతా (జీవ రాసులు) తమ తమ పనులలో నిమగ్నమయి ఉన్నాయి. ఉదాహరణకి సూర్యుడు, ప్రతీ రోజూ ఉదయాన ఉదయించి మనకు కావలసిన వెలుతురు మరియు వేడిని ప్రసాదిస్తాడు. అలాగే మానవులైన మనందరకి కూడా ఒక పని అప్పగించి ఈ లోకానికి పంపబడ్డాము. కానీ మనము ఎప్పుడెనా ఆలోచించామా! ఏ పని మీద మనము ఈ లోకానికి పంపబడ్డామో?

ఇంకో విషయము ఏమిటంటే, ప్రతీ దానికి మొదలు మరియు ముగింపు ఉ-ంటుంది. అలాగే మన ఇహలోక జీవితానికి కూడా ముగింపు ఉంది అన్న విషయం జగమెరిగిన సత్యం. మనందరి ప్రభువైన అల్లాహ్ ప్రసాదించిన కటాక్షాలను అనుభవిస్తున్న మనము, ఈ ఇహలోక జీవితం ముగిసిన తరువాత, ఒకరోజు, మన ప్రభువు ముందు నిలబడి, ఇహ లోకంలో అనుభవించిన కటాక్షాల యొక్క లెక్కను ఇవ్వాలి అన్న విషయాన్ని ఒక్క సారి కూడా ఆలోచించలేకపోయాము.

అల్లాహ్ తన ఖుర్ఆన్‌లో ఇలా సెలవిచ్చారు, 'వ మా ఖలక్‌తుల్ జిన్న వల్ ఇన్‌స ఇల్లా లియఅ్‌బుదూన్', దీని పరమార్థం ఏమిటంటే, మానవులను మరియు జిన్నాతులను నన్ను ఆరాధించడానికి మాత్రమే సృష్టించాను.

అంటే మానవునకు తన ప్రభువైన అల్లాహ్‌ను ఆరాధించడం తప్ప వేరే ఎటువంటి పని అప్పగించి పంపబడలేదు. కానీ వాస్తవంగా జరుగుతున్నది ఏమిటంటే, మానవుడు చేయవలసిన పనిని వదిలివేసి పగలు రాత్రి తప్పులు చేస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. తాను తన పై నిషేధించబడిన కార్యాలను చేస్తూ (హరామ్‌లను) గడుపుతున్నాడు.

గునాహ్ మొదలు పెట్టినప్పుడు సాలీడు గూడు (బూజు) వలే ఉంటుంది. కానీ దాని ప్రభావం పెద్ద పెద్ద ఓడల యొక్క లంగరు కంటే ప్రమాదకరంగా ఉంటుంది. అంటే మనిషి ఒక తప్పును మొదలు పెడుతూ పెడుతూ, ఒకటి రెండుసార్లు చేసి వదిలివేస్తాను అని అనుకుంటాడు కానీ అతడి వల కాదు కదా దానికి వశమైపోతాడు.

మనందరి ఆఖరి ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలాగ ప్రభోదించారు, 'ఎవరైనా తప్పు చేసినపుడు, అతడి మనసుపై ఒక నల్లటి మరక పడుతుంది. కానీ తోబా చేస్తే (అల్లాహ్‌తో క్షమాపణలు కోరినప్పుడు) ఆ తప్పు చెరిగిపోతుంది. అతడు కనుక ఆ తప్పు చేస్తూ ఉంటే కనుక అతడి మనసంతా నల్లగా తయారు అవుతుంది. (చీకటి అయిపోతుంది) నూర్ (దెవ వెలుగు) మరియు చీకటి ఒక చోట ఉండలేవు.

కానీ ఒక్క మాట! ఎవరైనా సముద్రం కంటే ఎక్కువగా తప్పులు చేసి ఉన్నా, ఒక వేళ తప్పును ఒప్పుకుని, ఇక నుండి చేయనని అల్లాహ్‌ను క్షమాపణలు కోరినచో, అల్లాహ్ యొక్క సౌర్యం పై ఒట్టు! అతడిని అల్లాహ్ తన నేస్తాన్ని చేసుకుని కబర్ నుండి లేపుతాడు. చరిత్రను తిరగ వేస్తే ఈ విషయమే అర్థం అవుతుంది.

నా అన్నదమ్ములారా! ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. నిన్ను నువ్వు ప్రశ్నించి చూసుకో. గునాహ్‌లను విడిచి పెట్టు. సృష్టిని విడిచి సృష్టిని సృష్టించిన వాని ప్రేమను మనసులో పెనవేసుకో. అల్లాహ్ కనుక నీ ప్రేమను స్వీకరించినట్లు అయితే కషం అనేది ఒక ఎత్తు, చిన్న పాటి బాధ కూడా కలగ కుండా చూసుకుంటాడు.

అలాహ్ నీ వాడెతే కనుక. సమసం నీదే

నీ వాడు కాకపోతే కనుక, రవ్వంత కూడా నీది కాదు

అల్లాహ్‌ను రాజీ చేయాలంటే కనుక తక్వా అలవరుచుకోవాలి. అల్లాహ్‌కు నచ్చని విషయాలను ఎట్టి పరిస్థితులలోనూ, ఎంత కష్టం ఎదురైననూ అమలు చేయకపోవడాన్ని తక్వా అంటారు. తక్వా ప్రకారం తమ జీవితాలను గడిపితేనే అలాహ్ ప్రాప్తిస్తాడు.

ఈ సంధర్భానుసారంగా మన ప్రియమైన మౌలానా అబ్దుల్ ఖవీ గారు తన ఉపన్యాసంలో వినిపించిన హజ్రత్ హకీమ్ అఖర్ సాహబ్ దామత్‌బరకాతుహుమ్ గారి కవిత్వాన్ని మీ కోసం ...

జఖమె హస్రత్ హజార్ ఖాయే తబ్ కహీఁ జా కె ఉన్ కొ పాయేఁ హైఁ
ఇన్ హసీనోఁ సె దిల్ బచానె మెఁ గమ్ భీ బహుత్ ఉఠాయేఁ హైఁ

ఎవరైతే తనను తాను అల్లాహ్‌కు అప్పగించుకున్నాడో, అతడి ముందు ఈ సమస్త లోకం యొక్క విలువ రవ్వంత కూడా ఉండదు. ఎవరికైతే అల్లాహ్ ప్రేమ యొక్క అనూభూతి తెలిసివచ్చిందో, ఈ లోకంలో ఉన్న అనుభూతులు అన్నీ అతడి ముందు లెక్క లేనివి అయిపోతాయి. మరియు ఎవరెతే అలాహను ప్రేమిసాడో. అలాహ్ అతడిని ప్రేమిస్తాడు.

ఎందుకంటే అల్లాహ్ తన ఖురాన్‌లో ఇలా సెలవిచ్చాడు: ఇన్నలాహ యుహిబ్బుల్ ముతకీన్ అంటే కచ్చితంగా అల్లాహ్ ముత్తకీలను ప్రేమిస్తాడు.

ఒక హదీసులో ఇలా వివరించబడి ఉన్నది: హరామ్‌లను విడిచి పెటు. ఎక్కువగా అరాదించేవాడివి అవుతావు.

హరామ్‌లను విడిచి పెట్టడంతో పాటుగా అల్లాహ్ యొక్క జికిర్ చేయడం, నమాజు చదవడం, ఖుర్‌ఆన్ పఠించడం, ఉపవాసాలు ఉండడం వంటివి అల్లాహ్ యొక్క నేకీలను సంపాదించిపెట్టేవే. అంతే కాక ఇటువంటి జీవితాన్నే తక్వా అంటారు.

తప్పు చేయాలన్న భావన కలిగినప్పుడు, అల్లాహ్ యొక్క ధ్యాసను మనసులో ఉంచుకుని, అలాహ్‌ను రాజీ పరచడానికి. ఆ తప్ప చేయకుండా ఉండటమే అత్యంత గొప్ప ఆరాధన.

హజ్రత్ హకీమ్ అఖ్తర్ సాహబ్ దామత్ బరకాతుహుమ్. హరి జీవితం యొక్క ఖులాసాను ఐదు సూత్రాలుగా వివరించారు:

ఇసాం మరియు మహిళలు

సంపాదకులు

(స్త్రీలకు ఇన్ని హక్కులను మరియు ఇంత ఉన్నతమైన స్థానాన్ని కల్పించిన ఇస్లాం బహు బారాతానికి అనుమతి ఎందుకు ఇచింది? ఇది సీలపె దౌరనం కాదా?)

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తెచ్చిన ఇస్లాం కంటే ముందు భార్యల సంఖ్య పై ఎటువంటి ఆపేక్షణ ఉండేది కాదు. అరబ్బు ప్రపంచంలో ఇస్లాం కంటే ముందు ప్రత్యేక నియమం అంటూ ఉండేది కాదు. విడాకుల గురించి కూడా ఎటువంటి నియమ నిబంధనలు ఏమీ ఉండేవి కావు. పురుషుడు తాను తలచినప్పుడు విడాకులు ఇచ్చేవాడు. ఇటువంటి పరిస్థితులను చక్క దిదడానికి మన అందరి ప్రభువైన అల్లాహ్ తరుపు నుండి సూచనలు ఇవఃబడాయి.
దివఃఖురాన్‌లో ఇలా చెప్పబడింది:

అనాధలకు న్యాయం చేయలేమన్న భయం మీకుంటే, మీకు నచ్చిన వేరే ఇతర స్త్రీలను ఇద్దరినిగానీ, ముగ్గురుని కానీ, నలుగురిని కానీ నిఖాహ్ చేసుకోండి. కానీ వారికి న్యాయం చేయలేమన్న భయం మీకు ఉంటే ఒకరితోనే సరి పెట్టుకోండి. లేదా మీ యాజమాన్యంలో ఉన్న బానిస స్త్రీలను మీ దాంపత్యంలోకి తీసుకోండి. మీరు అనాయానికి దూరంగా ఉండేందుకు ఇదే ఉత్తమమైన మార్గం.

ఇక్కడ చెపఃబడిన సూకులను పరిశీలించిన యెడల మనకు చాలా విషయాలు బోదపడతాయి.

1. భార్యల పట్ల న్యాయంగా వ్యవహరించాలి.

2. బహుభార్యత్వం యొక్క అనుమతి ఇవ్వబడింది. కానీ దానితో పాటుగా వారి మధ్య న్యాయంగా ప్రవర్తించాలన్న తాకీదు కూడా ఇవ్వబడింది. ఎట్టి పరిస్థుతులలో కూడా వారి మధ్య అన్యాయంగా వ్యవరించకూడదు అని సవివరంగా చెప్పబడింది.

3. అలా కాకుండా వారి మదఃన్యాయం చేయలేనఃఅనుమానం ఉంటే

కనుక ఒక్క భార్యతోనే సరి పెట్టుకోవాలని కూడా గట్టిగా చెప్పబడి ఉంది.

పురుషునికి ఏ సమయంలోనైనా లైంగిక వాంఛను తీర్చుకోవాల్సిన అవసరం రావచ్చు. దీనికి వ్యతిరేకంగా స్త్రీలలో అటువంటి వెసులుబాటు లేదు. అంతేకాక పురుషులు స్త్రీలలాగా సహనంతో ఉండలేరు. తమ భార్యలు దాంపత్య జీవితానికి అర్హులు అయ్యేవరకు తన కోర్కెలను అదుపులో ఉంచుకుంటారని మనము ఆశించలేము కూడా. అంతే కాక వారికి మార్గము చూపని ఎడెల వారు తప్పుడు దారిలో నడుస్తారు మరియు అన్యాయపు మార్గాలలో తమ కోరికలను తీర్చుకుంటారు. ఇలా జరిగితే కనుక సమాజంలో నైతిక విలువలు పడిపోవడమే కాక సమాజంలో నీచమైన ఆపవితి ఆపబలిపోతుంది.

ఈ విధంగా సమాజంలో వ్యభిచారాన్ని రూపు మాపి, నైతిక విలువలతో కూడిన సమాజం ఏర్పడడానికి, ఇస్లాం బహుభార్యత్వం అన్న మార్గాన్ని చూపించింది. అంతే కాక స్త్రీ మరియు పురుషుల శారీరిక నిర్మాణం మరియు వారి మనసతాలను పరిగణలోకి తీసుకుని ఇరువురికి పూర్తి న్యాయం చేకూర్చింది ఇసాం.

అంతే కాక ఖురాన్‌లో ఇలా కూడా వివరించబడింది:

మీ కొరకు నిషిద్ధం చేయబడినవారు, మీ తల్లులు, మీ కుమార్తెలు, మీ అక్కా చెల్లెళ్ళు, మీ మేనత్తలు, మీ తల్లి సోదరీమణులు (పిన తల్లులు), మీ సోదరుల కుమార్తెలు, మీ అక్కా చెల్లెళ్ళ కుమార్తెలు (మేన కోడళ్ళు), మీకు పాలిచ్చిన తల్లులు, మీతో పాటూ పాలు త్రాగిన సోదరీమణులు, మీ భార్యల తల్లులు (అత్తలు), మీరు దాంపత్య సుఖమును అనుభవించిన మీ భార్యల కూతుళ్ళు, ఎవరైతే మీ సంరక్షణలో ఉన్నారో! ఒక వేళ మీరు వారితో సమాగమం జరపకుండా ఉంటే (కేవలం నికాహ్ చేసుకుని, వారిని వదిలి పెట్టేసి ఉంటే – అట్టి పరిస్థురులలో వారి కూతుళ్ళను పెళ్ళి చేసుకోవడం మీ కొరకు) పాపం కాదు. మీ వెన్ను నుండి పుట్టిన మీ కొడుకుల భార్యలు, ఏక కాలంలో అక్కా చెల్లెళ్ళనిద్దరినీ వివాహ బంధంలో చేర్చడం కూడా నిషిద్ధమే. (ఈ హుకుమ్ రాక మునుపు) జరిగిందేదో జరిగి పోయింది. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు మరియు కరుణించేవాడు.

హదీసు ఆణిముత్యాలు

మౌలానా ముహమ్మద్ మంజూర్ నోమానీ (రెహ్)

సిఫారసు

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు:
ఆయన ఇలా అంటున్నారు. దైవ ప్రవక్తా! ప్రళయ దినాన మేము మా పరమ ప్రభువును చూడగలమా? అని కొంత మంది సహబా రజియల్లాహు అన్హుమ్ అడిగారు.

మిట్ట మధ్యాహ్నం వేళ ఒక్క మబ్బు కూడా లేని సమయంలో సూర్యుణ్ణి చూడడానికి మీకు ఏమైనా ఇబ్బంది కలుగుతుందా? అని ఆ ప్రశ్నకు జవాబుగా అన్నారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు.

'లేదు', అని వారందరూ సమాధానమిచ్చారు.

మరి పున్నమి రాత్రి మబ్బు లేనప్పుడు చంద్రుడుని చూడడానికి మీకు ఏమైనా ఇబ్బందులు ఎదురు అవుతున్నాయా? అని ప్రవక సలలాహు అలెహి వసలమ్ గారు ప్రశ్నించారు.

అప్పుడు వారు మళ్ళీ 'లేదు' అని సమాధానమిచ్చారు.

తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు, 'ఎవరి చేతిలోనైతే నా ప్రాణాలు ఉన్నాయో వారి సాక్షిగా చెబుతున్నాను. ఎలాగైతే మీరు అందరూ ఒకేసారి సూర్యుడను మరియు చంద్రుడను చూడగలుగుతున్నారో అలాగే హషర్ మైదానంలో మనందరి దైవమైన అల్లాహ్ తఆలాను చూడగలరు'.

అలా చెప్పిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఈ విధంగా సెలవిచ్చారు, 'ప్రళయ దినాన ఒక దాసుడు తన ప్రభువుకు ఎదురెనపుడు అలాహ్ అతనితో ఇలా అంటారు. ఓ ఫలానా!

నేను నీకు ఇహ లోకంలో గౌరవం ప్రసాదించలేదా?

నీ జాతికి నిన్ను నాయకుడుగా చేయలేదా?

నీకు భార్యను ఇవ్వలేదా?

నీకు గుర్రాలు. ఒంటెలు (సవారీ కోసం) ఇవలేదా?

నువ్వు పరిపాలించడానికి మరియు బాదఁతలు నిరఁహించడానికి నేను నీకు సేచఁను ఇవ్వలేదా?

యుద్ధంలో సంపాదించిన సొముఁలో నాలుగవ వంతు వసూలు చేయడానికి నీకు అనుమతిని ఇవ్వలేదా?

అప్పుడు ఆ దాసుడు, 'అవఁను. ఓ నా ఱపభువా! నీవఁ నాకు ఇవనీఁ ఱపసాదించావు' అని అంటాడు.

'మరి నీవు ఎప్పుడైనా నా ముందు హాజరు అవుతావని ఆలోచించావా లేదా?'.

అప్పుడు ఆ దాసుడు 'ఓ అలాహ్! నాకు ఎపఁడూ ఇలాంటి బావన కలగలేదు ' అని అంటాడు.

అప్పుడు అల్లాహ్, 'ఈ రోజు నా కారుణ్యం కూడా నినఁ అలాగే మరిచిపోతుంది. ఎలాగెతే నీవు నన్ను మరచిపోయావో' అని అంటాడు.

తరువాత దైవానికి మరొకడు ఆ తరువాత మూడవ దాసుడు తటస్థపడతాడు. దైవం అతణ్ణి కూడా ఇలాగే అడుగుతాడు. అప్పుడు ఆ దాసుడు ఇలా విన్నవించుకుంటాడు. 'ఓ ప్రభువా! నేను నిన్ను విశ్వసించాను. నీ గ్రంధాన్ని, ప్రవక్తలను విశ్వసించాను. నమాజులు చేసాను. ఉపవాసాలు పాటించాను. దానాలు కూడా చేసాను.' (ఇంతే కాక) ఆ దాసుడు తాను చేసిన మంచి పనుల గురించి ఎంతగా చెపఁగలడో, అంత వరకు శక్తి వంచన లేకుండా వివరిస్తాడు.

చివరకి అల్లాహ్, 'ఇక ఆగు! మేము ఇపఁడు నీ ముందు ఒక సాకిని ఱపవేశపెడుతున్నాము' అంటాడు.

నా గురించి సాక్ష్యమిచ్చేవాడు ఎవరబ్బా అని అలోచిస్తుండగానే అతడి నోటికి సీలు వేయబడుతుంది మరియు అతడి తొడను చెప్పమని ఆదేశించబడుతుంది.

అప్పుడు, అతడి తొడ, అతని మాంసం, అతని ఎముకలు, అతడు చేసిన పనులకు సాక్ష్యం చెబుతాయి. అతనికి సాకులు చెపే అవకాశం లేకుండా అలాహ్ ఇలా చేస్తాడు.

నిజానికి ఇతడు మునాఫిక్.

అలాహ్ అతడిని ఎంత మాఱతము ఇపపడడు.

(ముసిమ్)

ఆదర్శ ప్రాయమైన మన ప్రవక్త

డాక్టర్ అబుల్ హయ్ రెహ్మతుల్లాహి అలైహ్

మనందరి ప్రియమైన ప్రవక్త మరియు ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గొప్పతన్ని గురించి మరియు వారి ఉన్నతమైన ప్రవక్త తత్వాన్ని గురించి, వేరెవరో కాదు, మనందరి ప్రభువైన అల్లాహ్ తఆలా తన ఖుర్ఆన్‌లో ఎన్నో చోట వివరించారు.

ఒక చోట ఇలా వివరించారు,

'వారు (అల్లాహ్), తన రసూల్‌ని హిదాయత్ యొక్క సామాను (అంటే) ఖుర్ఆన్ మరియు అసలైన మతం (ఇస్లాం) ఇచ్చి, (ఈ ప్రపంచానికి) పంపించారు, మిగితా అన్ని మాతాలకంటే ఉన్నతమైనదిగా చేయడానికి మరియు అల్లాహ్ దీనంతటికీ సాక్ష్యము. ముహమ్మద్, అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ఎవరైతే వారితో ఉన్నారో వారు కాఫిరులకు గట్టి పోటీ ఇచ్చేవారై ఉంటారు మరియు వారు తమ మధ్య ఒకరిపై మరొకరు దయా గుణం కలిగి ఉంటారు. ఓ వ్యక్తీ (ఎవరినైతే నేను ఉద్దేశిస్తున్నానో) ! నీవు వారిని (ప్రవక్తను) ఒకసారి రుకూ చేస్తూ, మరొకసారి సజ్దా చేస్తూ మరియు అల్లాహ్ యొక్క సమ్మతం కోసం తపిస్తూ ఉండడాన్ని చూస్తావు'

(సూరహ్ పతహ్. బయానుల్ ఖుర్ఆన్)

మరొక చోట ఇలా వివరించారు,

'ఎవరైతే చదువు రాని నబీ మరియు రసూల్ (నబియుల్ ఉమ్మీయ్యి) గారిని అనుసరిస్తారో (అంటే వారు సెలవిచ్చిన విధంగా నడుచుకుంటారో), ఎవరినైతే వారు తమ వద్ద ఉన్న ఇంజీల్ మరియు తౌరాత్‌లలో వివరించిన విధంగా .....(మరియు వారి గుణాలలో ఒకటి ఏమిటంటే) వారు (ప్రవక్త గారు), వారికి మంచిని ఆదేశిస్తారు మరియు చేడును చేయవద్దని చెబుతారు మరియు స్వచ్ఛమైనవి వారి కోసం అనుమతింపబడినవి అని చెబుతారు మరియు చెడు పధార్థాలను వారి కోసం నిషేదించబడినవిగా చెబుతారు. ..... ఇందుమూలంగా, ఎవరైతే ఈ ప్రవక్త పె విశ్వసిస్తారో (ఈమాన్ తెస్తారో) మరియు వారికి మద్దతు ఇస్తారో (తోడుగా

ఉంటారో) మరియు వారికి సహాయ సహకారాలు అందిస్తారో మరియు వారితో పాటుగా పంపబడిన ఆ నూర్ (అంటే ఖుర్ఆన్) ప్రకారంగా అమలు చేస్తారో, అటువంటి వారు పరిపూర్ణమైన విధంగా ఉత్తీర్ణులవుతారు.

(సూరహ్ అత్‌రాఫ్, పారహ్ 9, రుకూ 19. ఆయత్ 107 – బయానుల్ ఖురాన్)

మరొక చోట ఇలా వివరించారు,

'వ మా యన్ తికు అనిల్ హవా. ఇన్ హువ ఇల్లా వహ్‌యున్ యూహా'

'మరియు వారు వారి మనసుకు నచ్చిన మాటలు చెప్పరు. ఆయన చెప్పేవనీ దైవ సందేశాలే (వహీ), ఏవైతే వారి వద్దకు పంపబడతాయో'

(సూరతున్ నజమ్, ఆయత్ 4 – బయానుల్ ఖుర్ఆన్)

మరొక చోట ఇలా వివరించారు,

'లకద్ జా అకుమ్ రసూలుమ్ మిన్ అన్ ఫుసికుమ్ అజీజున్ అలైహి మా అనిత్తుమ్ హరీసున్ అలైకుమ్ బిల్ ముఅ్‌మినీన రవూఫుర్ రహీమ్'

'(ఓ మానవులారా!) మీ వద్దకు ఒక ప్రవక్త వచ్చి ఉన్నారు, ఎవరైతే మీ జాతి (మానవజాతి) నుండి వచ్చాడో, ఎవరికైతే మీకు హాని కలిగించే విషయము చాలా బాధ కలిగిస్తుందో, ఎవరైతే మీకు లాభం కలిగాలని కోరుతుంటాడో, (ఇలా అందరి గురించి ఆలోచిసారు). ముఖ్యంగా విశ్వాసులపై అమితమైన దయకలిగి ఉంటాడు'.

ఇంకా తాను పంపిన ఆఖరి ప్రవక్త మరియు దైవ సమత్తమైన మతమైన ఇస్లాం వైపునకు ప్రభోదించే ఆ ప్రవక్తను అనుసరించాల్సిందిగా ఇలా ఆదేశించారు.

'లకద్ కాన లకుమ్ ఫీ రసూలిల్లాహి ఉస్వతున్ హసనా'

'అల్లాహ్ యొక్క ప్రవక్తలో మీ అందరి కొరకు ఒక గొప్ప ఆదర్శం ఉండి ఉన్నది మరియు ఎల్లకాలం ఉంటుంది'

(సూరతుల్ ఎహ్‌జాబ్, ఆయత్ 21 – బయానుల్ ఖుర్ఆన్)

మరొక చోట ఇలా వివరించారు,

'వ మా ఆతాకుముర్ రసూలు ఫ ఖుజూ వ మా నహాకుమ్ అన్‌హు ఫంతహూ'

'మరియు మీ ప్రవక్త ఏది ఇచ్చినా తీసుకో. మరియు దేని నుండి నిను ఆపితే (వారిస్తే) నువ్వు ఆగిపో'

(సూరతుల్ హషర్, ఆయత్ 7 – బయానుల్ ఖుర్ఆన్)

మరొక చోట ఇలా ప్రవచించారు,

'మన్ యుతిఇర్ రసూల ఫకద్ అతా అల్లాహ్'

‘ఎవరైతే ప్రవక్తను అనుసరిస్తారో వారు అల్లాహ్‌ను ఆచరించినటే’

(సూరతున్ నిసా, ఆయత్ 8 – బయానుల్ ఖుర్‌ఆన్)

మరొక చోట ఇలా వివరించారు,

‘వ మన్ యుతిఇల్లాహ వ రసూలహూ ఫ కద్ ఫాజ ఫౌజన్ అజీమా’

‘ఎవరైతే అల్లాహ్ మరియు వారి ప్రవక్తను అనుసరిసారో (చెపిన విదంగా ఆచరిసారో). వారు ఉనతమెన ఉతీరత సాదిసారు’

(21 వ పేజీ కొనసాగింపు)

1. ఎహలులాహ్ కీ ముసాహబత్ (అలాహ్ యొక ిపేమ కలిగి ఉన ివారితో కలిసి ఉండడం)

2. అల్లాహ్‌ను ఎల్లవేళలా ధ్యానించడం.

3. గునాహ్‌లకు దూరంగా ఉండడం.

4. వేటివల్లయితే గునాహ్‌లు జరుగుతాయో వాటి నుండి దూరంగా ఉండడం.

5. ప్రవక్త గారి సున్నత్‌ల ప్రకారం నడవడం.

నా యొక్క అన్నదమ్ములారా! గునాహ్‌లు వదిలివేయడం వల్ల మన మనసులకు కలిగే కష్టాన్ని దిగమింగడం అలవరచుకో. ఎందుకంటే అలాహ్ యొక ిపియమెన దాసుల యొక్క స్వాస ఇదే.

అల్లాహ్ మరొక చోట ఇలా సెలవిచ్చాడు: అలాహ్ యొక ిపియ దాసులు ఎవరంటే, ఎవరైతే జీవితాన్ని తక్‌వాతో గడుపుతారో.

జీవితాని ిఎవరెతే తక్‌వాతో గడుపుతారో. కచితంగా వారికి రెండు లాబాలు కలుగుతాయి.

1. తక్‌వా వల్ల అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలు లభిస్తాయి.

2. తక్‌వా వల్ల అంతా శాంతి సౌఖ్యాలు విరాజిల్లుతాయి.

అల్లాహ్ మనందరికీ గునాహ్‌లు వదిలి తక్‌వా యొక ిజీవితాని ిగడిపే దెరాని ిపసాదించుగాక. (ఆమీన్)

Printed, Published and Owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad Colony, Hyderabad - 59
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad - 59
Printed at Printline Printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad - 29
Editor: Mohammed Omar Farooq